# 'సండ్ర టీం' ఎన్నికల సీడీ ఆవిష్కరించిన సండ్ర





తల్లాడ: అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న సండ్ర, సత్తుపల్లి టౌన్: సండ్ర టీం సీడీని ఆవిష్కరిస్తున్న సండ్ర, తల్లాడ: బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 21: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం కోసం సత్తుపల్లికి చెందిన సండ్ర టీం తయారుచేయించిన ఎన్నికల పాటల సీడీని శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు. కులవృత్తుల వారికి తెలంగాణ కేసీఆర్ సర్కార్ అందించిన చేయూతను సంక్షేమాలను వివరిస్తూ మంచి సంగీతంతో పాటలను పొందుపర్చారు. ఈ సీడీని సండ్ర సత్తుపల్లి నియోజకవర్గం శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దుగేశ్, కొండపల్లి రమేశ్‌రెడ్డి, బాలాజీరెడ్డి హైదరాబాద్‌కు చెందిన నాయకులచే పాటలు రాయించారు. ఎమ్మెల్యే సండ్ర పాతసెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మచైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, వల్లభనేని పవన్, నడ్డి ఆనందరావు, ప్రకాశ్‌రావు, కాంతారావు పాల్గొన్నారు.

**అమ్మవారి విగ్రహం వద్ద సండ్ర పూజలు**

తల్లాడ, అక్టోబర్ 21: మండలంలోని రంగంబంజరలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళలందరూ సంతోషంగా బతుకమ్మ ఆడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, పట్టణ అధ్యక్షుడు జీవీఆర్, ఎంపీటీసీ బానోత్ మోహన్, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ లింగ, బీఆర్‌ఎస్ నాయకుడు సగ్గుర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**పలుకుటుంబాలను పరామర్శించిన సండ్ర**

తల్లాడ, అక్టోబర్ 21: మండలంలోని నారాయణపురం, నూతనకల్ గ్రామాల్లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం పరామర్శించారు. నారాయణపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకటరెడ్డి, నారాయణపురం గ్రామంలో జీడిమల్ల కిశోర్‌రెడ్డికి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాపడంతో వారిని ఆయనను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన సంగసాని విజయ్, నూతనకల్ గ్రామానికి చెందిన దుగ్గిరాల బాలస్వామి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నూతనకల్ గ్రామానికి చెందిన ముకర కృష్ణ అనారోగ్యానికి గురికావడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, మండల, పట్టణ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, జీవీఆర్, సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, మండల, పట్టణ ఉపాధ్యక్షులు చల్లా నాగులు, సంఘసాని శ్రీను, ఎస్సీసెల్ నాయకులు ఎక్కిరాల సుదర్శన్, నూతనకల్ వైస్‌సర్పంచ్ సీతారాములు, అంజయ్య, రమేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మద్యం, గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి

**జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి

సత్తుపల్లి, అక్టోబర్ 21: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గానికి సరిహద్దున ఉన్న ఏపీలోని ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి మద్యం, నాటుసారా, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు సిద్ధం చేశామని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధనరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జే కన్వెన్షన్ హాల్‌లో ఖమ్మం, కొత్తగూడెం, ఏపీలోని ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన ఎక్సైజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి రవాణాను అరికట్టేందుకు ఇరురాష్ట్రాల అధికారులు సమన్వయంతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకుని రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాలైన మేడిశెట్టివారిపాలెం, వేంసూరు మండలం వెంకటాపురం, పెనుబల్లి మండలం ముత్తగూడెం, కల్లూరు మండలం పేరువంచ గ్రామాల్లో సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిరంతరం గస్తీ ఉంటూ అక్రమ మద్యం, నాటుసారా, నల్లబెల్లం తదితర వాటిపై దృష్టి సారించి రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ గణేశ్, ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు చందర్‌రావు (ఏలూరు), ప్రసాదరావు(ఎన్టీఆర్ జిల్లా), ఖమ్మం, కొత్తగూడెం అధికారులు నాగేందర్‌రెడ్డి, జానయ్య, కరంచంద్, సుబ్బారావు, రాజశేఖరరావు, సీఐలు ప్రసాద్, రమ్యారెడ్డి, నాగయ్య, పోశెట్టి, చింతలపూడి, తిరువూరు, నూజివీడు, జంగారెడ్డి, మైలవరం సీఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## సండ్ర గెలుపు కోసం ప్రచారం



దోశలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, నాయకులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 21: ఎమ్మెల్యే, సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపును కాంక్షిస్తూ శనివారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలకు వెళ్లి సండ్రకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ సంక్షేమ పథకాల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచారు. పట్టణాన్ని అభివృద్ధి చేసిన సండ్రకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మచైర్మన్ వనమా వాసు, వేములపల్లి మధు, బీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకమరాజు, వల్లభనేని పవన్, మాధురి మధు, అమరవరపు కృష్ణారావు, జొన్నలగడ్డ శ్రీను, సాంబ, యాసీర్, వేణు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కల్లూరు, అక్టోబర్ 21: పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసిన ఘటన శనివారం మండలంలోని కిష్టయ్యబంజరు గ్రామశివారు చెరువు కట్టపై చోటుచేసుకున్నది. ఎస్సై రఘు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కిష్టయ్యబంజరు చెరువుకట్టపై పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని సిబ్బందితో కలిసి స్థావరంపై దాడిచేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.3,050 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అశోకచక్రవర్తి**



మాట్లాడుతున్న ఆర్డీవో అశోక చక్రవర్తి

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 21: రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అశోకచక్రవర్తి హెచ్చరించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఎన్నికల్లో అక్రమాలను నిరోధించేందుకు సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, అధికారులు ఈ యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లయితే సీవిజిల్ యాప్‌తో ఫిర్యాదు చేస్తే 30 నిముషాల్లోనే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తారన్నారు. అదేవిధంగా సువిధ యాప్ ద్వారా వివిధ రాజకీయ పార్టీల నేతలు సమావేశాలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవచ్చన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎక్కడైనా అల్లర్లు, అవకతవకలు జరిగితే తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, కంట్రోల్‌రూం 24 గంటల పాటు పనిచేస్తుందన్నారు. డబ్బు పంపిణీ, అక్రమ రవాణా, మతపరమైన ప్రచారాలు, ఓటర్లను లోబర్చుకునే ప్రయ త్నాలు చేస్తే 9032829032 నెంబరుకు కాల్ లేదా వాట్సాప్‌లో మెస్సేజ్ పంపవచ్చన్నారు. నియోజకవర్గంలో సత్తుపల్లి మండలం మేడిశెట్టివారిపాలెం, వేంసూరు మండలం వెంకటాపురం, పెనుబల్లి మండలం ముత్తగూడెం, కల్లూరు, తల్లాడ మండలాల్లో బోర్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఈ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిఘా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 291పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇందులో 2,38,621 మంది ఓటర్లు ఉన్నారన్నారు. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునే సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. బంగారం, నగదు, రవాణా చేయొద్దని, పరిమితికి మించి నగదు రవాణా చేస్తే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల దినోత్సవం



పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న బెటాలియన్ అధికారులు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గంగారం 15వ బెటాలియన్‌లో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ వెంకటరాములు హాజరై అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ దేశం, సమాజం కోసం అమరులైన వారిని స్మరిస్తూ వారి జ్ఞాపకంగా అక్టోబర్ 21న అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. సంఘవిద్రోహ శక్తులను ఎదుర్కొనేందుకు వారి నుంచి సమాజాన్ని కాపాడుకునేందుకు పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఉదయ్‌భాస్కర్‌రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆర్ఐ, ఆర్ఎస్సైలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



పెనుబల్లి: తాళ్లపెంటలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, అక్టోబర్ 21: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద శనివానం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు కుంకుమపూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తాళ్లపెంటలో దుర్గాదేవి వద్ద బీఆర్ఎస్ నాయకులు కొత్తగుండ్ల అప్పారావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేంసూరులో..**



వేంసూరు: భీమవరంలో అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భవానీ మాలధారులు

వేంసూరు, అక్టోబర్ 21: మండలంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. మహిళలు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమవరంలో అమ్మవారి విగ్రహం వద్ద భవానీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్లపాడులో అమ్మవారి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.